షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 326 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 11 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 326 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 11 October 2024 PAGES : 8 PRICE : 5/-


## 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' ప్రణాళికను రద్దు చేయండి


- కేరళ అసెంబ్లీ తీర్మానం
- 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' ప్రతిపాదన దేశంలోని సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తుంది
- 'ఈ ప్రతిపాదన అప్రజాస్వామికం
- దేశంలోని సామాజిక, సాంస్కృతిక, రాజకీయ వైవిధ్యాలను దెబ్బతీసే ప్రయత్నం



## రతన్ టాటాకు కన్నీటి వీడ్కోలు..

- అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- వర్లి శ్మశాన వాటికలో ముగిసిన అంత్యక్రియలు
- పలువురు ప్రముఖులు ఈ అంత్యక్రియల్లో పాల్గొని రతన్ టాటాకు కడసారి కన్నీటి వీడ్కోలు
- కేంద్ర ప్రభుత్వం తరపున హోంమంత్రి అమిత్ షా హాజరు





## రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల

- ఈసారి రూ.1,78,173 కోట్ల మేర పన్నుల వాటా విడుదల చేసిన కేంద్రం
- ఏపీకి రూ.7,211 కోట్లు... తెలంగాణకు రూ.3,745 కోట్లు విడుదల
- అత్యధికంగా యూపీకి రూ.రూ.31,962 కోట్లు
- రాష్ట్రాల అభివృద్ధి, మూల ధన వ్యయానికి ఊతమిచ్చేందుకు ఈ నిధులు ఉపయోగపడతాయని కేంద్రం భావన

# కేంద్రంలో చంద్రబాబు పరపతి పెరిగిందా



- జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో బీజేపీ ఓటమి పాలయితే చంద్రబాబు డిమాండ్ మరింత పెరగనుంది హర్యానాలో తిరిగి బీజేపీ పుంజుకుంది.
- మోదీ కూడా తన పాత వైఖరిని పక్కన పెట్టి చంద్రబాబును మంచి చేసుకోవడానికే ప్రయత్నించాలి
- ఒకరకంగా ఆంధ్రప్రదేశ్ కు ఇది శుభపరిణామమే
- మోదీ ప్రభుత్వం పూర్తిగా చంద్రబాబు మద్దతు పై ఆధారపడింది
- అలాగని చంద్రబాబు గొంతెమ్మ కోరికలు కోరడం లేదు
- రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యంగా ఆయన అనేక మార్లు ఢిల్లీ వెళ్లారు.

**విజయవాడ**

కేంద్ర ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు కీలకంగా మారను న్నారు. ఆయన త్వరలోనే కీ రోల్ పోషిస్తారని తెలిసింది. జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో బీజేపీ ఓటమి పాలయితే చంద్రబాబు డిమాండ్ మరింత పెరగనుంది. హర్యానాలో తిరిగి బీజేపీ పుంజుకుంది. జమ్మూ కాశ్మీర్ లో మాత్రం ఇండియా కూటమి ముందంజలో ఉంది. ఎలా జరిగినా కేంద్ర ప్రభుత్వం చంద్రబాబు చెప్పినట్లు తలాడించాల్సిందే. ఎగ్జిట్ పోల్స్ కూడా దాదాపు అవే చెప్పాయి. కాంగ్రెస్ కూటములు రెండు రాష్ట్రాల్లో విజయం సాధిస్తుందని చెప్పాయి. దీంతో చంద్రబాబు ఇక అడిగింది అడిగినట్లు జరుగుతుంది. మోదీ కూడా తన పాత వైఖరిని పక్కన పెట్టి చంద్రబాబును మంచి చేసుకోవడానికే - మిగతా3లో



## వ్యాపార రంగంలో రతన్ టాటా వంటి వారు ఎంతో అరుదు

- ముంబయిలో రతన్ టాటా భౌతికకాయానికి నివాళులు అర్పించిన చంద్రబాబు
- ఆయనతో తన సాన్నిహిత్యాన్ని గుర్తుచేసుకున్న ఏపీ సీఎం
- డబ్బు సంపాదించడమే కాకుండా, ఆ డబ్బును ప్రజలకు ఖర్చు చేశారని వెల్లడి
- రతన్ టాటా భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్

**ముంబయి**

ముంబయిలో రతన్ టాటా భౌతికకాయానికి ఏపీ సీఎం చంద్రబాబు పుష్పాంజలి ఘటించారు. తన కుమారుడు, మంత్రి నారా లోకేశ్ తో కలిసి ముంబయిలోని నారిమన్ పాయింట్ వద్దకు విచ్చేసిన చంద్రబాబు... రతన్ టాటా భౌతికకాయానికి నివాళులు అర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆ మహోన్నత వ్యాపారవేత్తతో తన సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. రతన్ టాటా ఒక అద్భుతమైన వ్యక్తి అని అభివర్ణించారు. ఆయనతో తనకు ఎంతో సాన్నిహిత్యం ఉందని వెల్లడించారు. ఆయన - మిగతా3లో



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పవన్ కళ్యాణ్

- "బలమైన శరీరం ఉంటేనే.. బలమైన మనస్సు ఉంటుంది
- బలమైన దేహదారుఢ్యం ఉంటేనే మానసికంగా మెరికల్లాంటి భావి తరాలు తయారవుతాయి.
- కూటమి ప్రభుత్వం వచ్చాక చాలా ఏళ్లకు మళ్లీ పల్లెల్లో అభివృద్ధికాంతులు దర్శనమిస్తున్నాయి.
- డిప్యూటీ సీఎం పవనకళ్యాణ్ పల్లెల్లో తన మార్కుపాలన కోసం వడివడిగా అడుగులు వేస్తున్నారు

**అమరావతి**

జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మైసూరవారిపల్లికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. రూ. 60 లక్షలు సొంత నిధులు వెచ్చించి ఆ ఊరిలో పాఠశాల కోసం ఎకరం ఆట స్థలం కొనుగోలు చేసి.. ఆ స్థలాన్ని మైసూరవారిపల్లి పంచాయతీ పేరిట రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చారు. మైసూరవారిపల్లి గ్రామ సభకు వెళ్లిన సందర్భంలో అక్కడ పాఠశాలకు ఆట స్థలం లేదన్న విషయాన్ని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పవన్ కళ్యాణ్‌కు వివరించారు. దసరాలోపు ఆట స్థలం ఏర్పాటు చేస్తామని - మిగతా3లో

## కొత్త మద్యం దుకాణాలకు వెల్లువెత్తిన దరఖాస్తులు..

ప్రభుత్వ ఖజానాకు భారీ ఆదాయం!

బుధవారం రాత్రి వరకు వచ్చిన మొత్తం దరఖాస్తులు 57,709

ఫీజు రూపంలో ప్రభుత్వ ఖజానాకు రూ. 1154. 18 కోట్ల ఆదాయం

దరఖాస్తుకు మరో రెండు రోజుల అవకాశం

మరింత ఆదాయం వచ్చే అవకాశం ఉందన్న ఎక్సైజ్ అధికారులు



## సూర్యప్రభ వాహనంపై బద్రి నారాయణుడి అలంకారంలో మలయప్పస్వామి దర్శనం

### కోలాహలంగా మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ

**తిరుమల**

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్స వాల్లో భాగంగా మలయప్పస్వామి గురు వారం బద్రి నారాయణుడి అలంకారంలో సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్యప్రదాతని అర్చకులు తెలిపారు. ఔషధీపతి అయిన చంద్రుడు కూడా సూర్యతేజం వల్లనే - మిగతా3లో

# కూటమి పాలనలో వ్యవస్థలన్నీ నాశనం



- విద్యా, వైద్యరంగాలను భ్రష్టుపట్టించారు.
- గత ఎన్నికల్లో చంద్రబాబు అబద్ధాలతో పోటీ పడలేకపోయాం
- ఇప్పటికే లక్షన్నర పెన్షన్లు కట్ చేశారు
- రెడ్‌బుక్ పాలన తీసుకొచ్చి ప్రజలను భయపెడుతున్నారని
- వైసీపీ హయాంలో లంచాలు లేకుండా పథకాలను అందించాం
- కష్టాలు ఎప్పుడూ శాశ్వతంగా ఉండవని
- విలువలు, విశ్వసనీయతే శ్రీరామరక్ష
- 16 నెలలు జైల్లో పెట్టారు.. వేధించారు.. అయినా కూడా
- ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్

**అమరావతి**

ఏపీలో గడిచిన నాలుగు నెలలకాలంలో వ్యవస్థలన్నీ నాశనం అయ్యాయని ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. విద్యా, వైద్యరంగాలను భ్రష్టుపట్టించారని విమర్శించారు. రేపల్లె నియోజకవర్గానికి చెందిన వైసీపీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో చంద్రబాబు అబద్ధాలతో పోటీ పడలేకపోయామని అన్నారు. అబద్ధాలు చెప్పి నా ఈరోజు ప్రజల వద్దకు వెళ్లలేని పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. ఇప్పటికే లక్షన్నర పెన్షన్లు కట్ చేశారని దుయ్యబట్టారు. రెడ్‌బుక్ పాలన తీసుకొచ్చి - మిగతా3లో

# కూటమి పాలనలో వ్యవస్థలన్నీ నాశనం

-మొదటిపేజీ తరువాయి

ప్రజలను భయపెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజానికం చంద్రబాబు మోసాలను గమనించి తిరుగబడుతున్నారని, రాబోయే రోజుల్లో ఆ పార్టీకి సింగిల్ డిజిట్ కూడా ఇవ్వరని జోస్యం చెప్పారు.

వైసీపీ హయాంలో లంచాలు లేకుండా పథకాలను అందించామని పేర్కొన్నారు. కష్టాలు ఎప్పుడూ శాశ్వతంగా ఉండవని అన్నారు. విలువలు, విశ్వసనీయతే శ్రీరామరక్ష అని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత వైసీపీకి దక్కుతుందని అన్నారు.

రేపల్లె నియోజకవర్గంలో అనుకోని పరిస్థితులు ఉత్పన్నమయ్యాయన్నారు. కష్టాలు ఎప్పుడూ శాశ్వతంగా ఉండవని.. చీకటి తర్వాత వెలుగు తప్పకుండా వస్తుందని, ఇది సృష్టి సహజమని చెప్పుకొచ్చారు. విలువలు, విశ్వసనీయతే శ్రీరామ రక్ష అని అన్నారు. "వ్యక్తిత్వమే మనల్ని ముందుకు నడిపిస్తుంది.. మనం చేసిన మంచి పనులు ఎక్కడికీ పోలేదు. మనం చేసిన మంచి ప్రతి ఇంట్లో ఉంది" అని పేర్కొన్నారు.

అబద్ధాలతో మోసం..

కార్యకర్తలు ఏ గ్రామంలోనైనా ఈ పనులన్నీ చేశామని గర్వంగా చెప్పుకోగలరన్నారు. చంద్రబాబులా అబద్ధాలు ఆడలేకపోయామని విమర్శించారు. చంద్రబాబు అబద్ధాలతో



పోటీపడలేకపోయామన్నారు. ఒకవేళ అలాంటి అబద్ధాలు చెప్పినా.. ఇవాళ ప్రజల ముందుకు వెళ్లలేని పరిస్థితి ఉండేదన్నారు. తెలుగుదేశం కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. "పిల్లలు రూ.15వేలు గురించి అడుగుతారు.. మహిళలు రూ.18వేలు గురించి అడుగుతారు.. పెద్దవాళ్లు రూ.48వేల గురించి అడుగుతారు.. మన హయాంలో ఇసుక మీద ప్రభుత్వానికి డబ్బులు వచ్చేవి.. ఇవాళ ఉచితం లేదు కానీ రెట్టింపు కన్నా, ఎక్కువరేట్లకు అమ్ముతున్నారు" అంటూ మండిపడ్డారు. చంద్రబాబు అబద్ధాలు చెప్పారని.. ప్రజలను అబద్ధాలతో మోసం చేశారన్నారు. ఆ మోసాలకు గురైన ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. అన్నీ చేసిన వైసీపీకే ఇలా అయితే, ప్రజలను ఇంతలా మోసం చేసిన చంద్రబాబును ప్రజలు ఏం చేస్తారో అని... చంద్రబాబుకు సింగిల్ డిజిట్ కూడా ఇవ్వరంటూ వ్యాఖ్యలు చేశారు.

మోపిదేవికి మంచే చేశాం కానీ...

పార్టీని వీడి మోపిదేవి వెంకట రమణ వెళ్లిపోవడం బాధాకరమన్నారు. మోపిదేవి వెంకటరమణ విషయంలో ఎప్పుడూ తప్పు చేయలేదన్నారు. ఏరోజైనా మోపిదేవి వెంకటరమణకి మంచే చేశామని చెప్పుకొచ్చారు. తాను ఎమ్మెల్యేగా ఓడిపోయినా మంత్రి పదవి ఇచ్చామని తెలిపారు. మండలిని రద్దు చేయాలన్న ఆలోచన వచ్చినప్పుడు ఆయన పదవిపోకుండా అడిగిన వెంటనే రాజ్యసభకు పంపామన్నారు. ఒక మత్స్యకారుడికి తొలిసారిగా రాజ్యసభ ఇచ్చిన ఘనత వైసీపీదన్నారు. "ఇప్పుడు గణేష్‌కు మీ మద్దతు చాలా అవసరం.. కష్టాలు కొత్తేమీ కాదు.. రాజకీయాల్లో కష్టాలు శాశ్వతం కాదు. మా నాన్న ముఖ్యమంత్రి.. అయినా కష్టాలు వచ్చాయి. పెద్దవాళ్లంతా ఏకమయ్యారు, తప్పుడు కేసులు పెట్టారు. 16 నెలలు జైల్లో పెట్టారు, వేధించారు. అయినా ప్రజలు ముఖ్యమంత్రిగా ఆశీర్వదించలేదా? మంచివైపు దేవుడు తప్పకుండా ఉంటాడు" అంటూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పవన్ కళ్యాణ్

-మొదటిపేజీ తరువాయి

నాడు ఆయన హామీ ఇచ్చారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ సొంత ట్రస్ట్ నుంచి రూ. 60 లక్షలు ఖర్చు చేసి స్థలం కొనుగోలు చేసి ఇచ్చారు. ఆ స్థలం పత్రాలను ఆ గ్రామ పెద్దలకు అధికారికంగా అంద చేశారు. మైసూరవారిపల్లిలో మొదలుపెట్టిన ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా తీసుకువెళ్తామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆట స్థలాలు లేని పాఠశాలల గుర్తింపు ప్రక్రియ ప్రారంభించి.. ప్రతి పాఠశాలలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసే ప్రక్రియకు శ్రీకారం చుడతామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ కార్యక్రమం ముందుకు తీసుకువెళ్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. "బలమైన శరీరం ఉంటేనే.. బలమైన మనస్సు ఉంటుంది. బలమైన దేహదారుఢ్యం ఉంటేనే మానసికంగా మెరికల్లాంటి భావి తరాలు తయారవుతాయి. అలాంటి వారే దేశ సంపద అవుతారు. అయితే మెరికల్లాంటి భావితరాలను తయారు చేయడానికి అవసరం అయిన ఆట స్థలాలు పాఠశాలల్లో అందుబాటులో లేవు. మైసూరవారిపల్లి గ్రామ సభకు వెళ్లిన సమయంలో అక్కడ పాఠశాలకు ఆట స్థలం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు నా దృష్టికి తీసుకువచ్చారు. దసరా లోపు ఆట స్థలం ఏర్పాటు చేస్తామని మాటిచ్చాను. ఆ మాట ప్రకారం నా సొంత ట్రస్ట్ నుంచి రూ. 60 లక్షలు ఖర్చు చేసి మైసూరవారిపల్లి ప్రభుత్వ పాఠశాలకు ఆట స్థలం కొనుగోలు చేసి ఇచ్చానని" ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చాక చాలా ఏళ్లకు మళ్లీ పల్లెల్లో అభివృద్ధికాంతులు దర్శనమిస్తున్నాయి. పంచాయతీరాజ్ శాఖ మంత్రి డిప్యూటీ సీఎం పవనకళ్యాణ్ పల్లెల్లో తన మార్కుపాలన కోసం వడివడిగా అడుగులు వేస్తున్నారు. వైసీపీ హయాంలో కునారిల్లిన గ్రామ పంచాయతీలకు మళ్లీ జవసత్వాలు నింపే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్రం ఇచ్చే ఆర్థిక సంఘం నిధులను అప్పట్లో జగన సర్కారు ఇతరత్రా వాటికి వాడేసింది. దీంతో పంచాయతీ ఖజానా ఖాళీ అయింది. కనీసం బ్లీచింగ్ పౌడరు చల్లేందుకు కూడా నిధులు లేని దుస్థితి. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక పంచాయతీలకు ఊపిరి పోస్తున్నారు. ఆర్థిక సంఘం నిధులు వచ్చాయి. దీంతో గ్రామ పంచాయతీలకు పూర్వవైభవం దిశగా అడుగులు పడుతున్నాయి.

**జిల్లాలో రూ.71 కోట్లతో పల్లెలకు మౌలిక వసతులు**

జిల్లాలో 562 గ్రామ పంచాయతీల్లో రూ.71.15 కోట్ల వ్యయంతో సిమెంటు రోడ్లు, డ్రైనేజీలు, మెటల్ రోడ్లు, ఇతర పనులను పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో చేపట్టనున్నారు. ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 'పల్లె పండుగ' పేరిట పంచాయతీ వారోత్సవాలను నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో అబవృద్ధి పనులు చేపడతారు. రహదారులు అన్నీ సంక్రాంతిలోపు అందుబాటులోకి తీసుకువచ్చి పండుగ వాతావరణంలో కళకళలాడాలనేది ప్రభుత్వలక్ష్యం. అయితే ఈ పనులన్నీ డిసెంబరులోగా పూర్తి చేసేందుకు టార్గెట్ పెట్టుకున్నారు. ఇందులో రూ.56.72 కోట్లతో 12.65 కిమీ సీసీరోడ్లు, రూ.7.90కోట్లతో 140 కి.మీ బీటీ రోడ్లు, రూ.3.62 కోట్లతో 24కి.మీ డబ్ల్యుబీఎం రోడ్లు, రూ.2.85 కోట్లతో 43 పాఠశాలలకు 28.25 మీటర్ల మేర కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడతారు.

**కేటాయింపులు ఇలా**

మైదుకూరు నియోజకవర్గంలో 203 పనులు చేప్టట్టనున్నారు. కమలాపురంలో 278పనులు, బద్వేలులో 213, పులివెందులలో 89, జమ్మలమడుగులో 116, ప్రొద్దుటూరులో 48, రాజుపాళెంలో 29.. మొత్తం 976 పనులు చేపట్టనున్నారు. ఇందుకు రూ.71.15 కోట్లు ఖర్చు చేయనున్నారు. అయితే ఇప్పటికే 955 పనులు శ్రీకారం చుట్టగా 21 పనులు జరుగుతున్నాయి. ఇక 14 వతేదీ నుంచి 20 వరకు పండుగ వాతావరణంలో మిగిలిన పనులను ప్రారంభించనున్నారు.

# కేంద్రంలో చంద్రబాబు పరపతి పెరిగిందా

-మొదటిపేజీ తరువాయి

ప్రయత్నించాలి. ఒకరకంగా ఆంధ్రప్రదేశ్ కు ఇది శుభపరిణామమేనని అంటున్నారు.

గతంలో ఎన్నడూ లేని పరిస్థితులు ఇప్పుడు కేంద్రంలో తలెత్తాయి. మోదీ ప్రభుత్వం పూర్తిగా చంద్రబాబు మద్దతు పై ఆధారపడింది. అలాగని చంద్రబాబు గొంతెమ్మ కోరికలు కోరడం లేదు. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యంగా ఆయన అనేక మార్లు ఢిల్లీ వెళ్లారు. కేంద్రంలో పెద్దలు కలిశారు. ముఖ్యంగా రాజధాని అమరావతి, పోలవరం నిధుల కోసం ఆయన ప్రయత్నాలు చేస్తున్నారు. కేంద్రం సహకరిస్తే ఈ రెండు ప్రాజెక్టులు పూర్తి చేయడం సులువుగా మారుతుంది. చంద్రబాబు విభజన ఆంధ్రప్రదేశ్ కు రెండో సారి సరైన సమయంలో ఆయనకు ముఖ్యమంత్రి పదవి దక్కింది. మోదీని యాచించే పరిస్థితి నుంచి శాసించే స్థాయికి రావడం రాష్ట్రానికి మంచిదే.ఇప్పుడు చంద్రబాబు ముందున్న లక్ష్యం కేవలం ఆ రెండు ప్రాజెక్టులు మాత్రమే కాదు. కేవలం అమరావతి, పోలవరం ప్రాజెక్టు అని కూర్చుంటే భవిష్యత్ లో రాజకీయంగా ఇబ్బందులు తప్పవు. ఆయన మిగిలిన సమస్యలపైన కూడా దృష్టి పెట్టాలి. ముఖ్యంగా విద్య, వైద్యం వంటి రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు తేవాల్సి ఉంటుంది. అలా కాకుండా అమరావతి, పోలవరంపైనే ఫోకస్ పెడితే మాత్రం అభాసుపాలు కాక తప్పదు. మోదీ ప్రభుత్వం కూడా ఆ రెండింటికీ సాయం చేసి మిగిలిన వాటి విషయంలో చేతులెత్తేస్తే అప్పుడు జనాలకు సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడతుంది.అయితే చంద్రబాబు నాయుడు అనుభవం ఉన్న నేత. ఆయనకు వేరు ఇంకొకరు చెప్పాల్సిన పనిలేదు. చరిత్రలో చిరస్థాయిగా తన పేరును నిలిచిపోవడానికి పోలవరం, అమరావతి నిర్మాణాలను పూర్తి చేయాలన్న పట్టుదలతో ఉన్నారు. అదే సమయంలో అన్ని ప్రాంతాలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే కాకుండా, మరిన్ని నిధులు తేవాలన్న ప్రయత్నంలోనే ఢిల్లీలో మకాం వేసి ఉన్నారు. ఒక్కో ప్రాంతానికి ఒక్కో హామిని నెరవేర్చి ఆయన తానేంటో నిరూపించుకోవాలనుకుంటున్నారు. చంద్రబాబు కు అలా కలసి రావడంతో ఢిల్లీలో ఆయన చెప్పినట్లే జరిగే అవకాశాలు సుస్పష్టంగా కనిపిస్తున్నాయి. అందుకే ఎక్కువ సార్లు ఢిల్లీ వెళ్లి రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రయత్నిస్తున్నారన్నది అంతే నిజం.

# కూతురి కోసం కోలగట్ల పవన్ జపం

**విజయనగరం :** విజయనగరం జిల్లాలో మాస్ ఫాలోయింగ్ ఉన్న లీడర్లలో ముందు వరుసలో ఉంటారాయన. జిల్లాలో దిగ్గజ వంశాన్ని ఎదుర్కొన్ని రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. అలాంటి మాస్ లీడర్ మొన్నటి ఎన్నికల్లో దారుణ పరాజయం తర్వాత సొంత పార్టీ వారికే కనిపించడం మానేశారు. పవర్‌లో ఉన్నప్పుడు హెలికాప్టర్‌తో పూలు జల్లించుకున్న ఆ ఘనాపాటి.. ఇప్పుడు ముఖం చాటేయడంతో ఆయన పొలిటికల్ ఫ్యూచర్‌పై రకరకాల ప్రచారాలు మొదలయ్యాయి. ఇంతకీ ఆ లీడర్ ఎవరో తెలుసా? కోలగట్ల వీరభద్ర స్వామి.మొదట కాంగ్రెస్ , తర్వాత ఇండిపెండెంట్ , ఆ తర్వాత వైసీపీ ఇలా సాగిన కొలగట్ల రాజకీయ ప్రస్థానం ఇప్పుడు కొత్త టర్న్ తీసుకోబోతుందని అంటున్నారు. కొలగట్ల జనసేన వైపు చూస్తున్నారన్న ప్రచారం జోరుగా సాగుతుంది. పార్టీలు మారినా విజయనగరం జిల్లా కేంద్రంలో స్వామికి మంచి పట్టు ఉంది. మాస్ లీడర్ గా ఆయనకి ఉన్న గుర్తింపు ఇంకెవ్వరికీ లేదనే చెప్పాలి. అశోక్ గజపతిని, ఆయన కుమార్తెని కూడా ఓడించిన చరిత్ర ఆయనది.ఎన్ని సార్లు ఓడిన పట్టువదాలని విక్రమార్కుడిలా పోరాటం చేసి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. అశోక్‌గజపతిరాజుని, ఆయన కుమార్తె అదితిని ఓడించిన ఘనత దక్కించుకున్నారు. అందుకు తగ్గట్లు కేడర్ ను కూడా బలోపేతం చేసుకున్నారు. అంతటి మాస్ ఇమేజ్ ఉన్న లీడర్ కాబట్టే 2014లో కొలగట్ల ఓడిపోయినప్పుడు జగన్ పిలిచి మరీ ఎమ్మెల్సీని చేశారంటారు. మాస్ ఇమేజ్‌కి తగ్గట్లే అవినీతి మరకలను అంటించుకున్నారనే టాక్ నడుస్తోంది. గత ప్రభుత్వంలో డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న సమయంలో నియోజకవర్గంలో అన్ని వ్యాపారాలలో వాటాలు మాత్రమే కాకుండా , కొన్నిటిని దబాయించి మరీ లాక్కున్నారనే అపప్రద కూడా మూటగట్టుకున్నారట. రియల్ ఎస్టేట్‌లో అయితే తన సొంత ఎస్టేట్ అన్నట్లు దోచుకున్నారనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా ఆయన చిన్న అల్లుడు ఈశ్వర్ కౌశిక్‌పై గంజాయి సరఫరా ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.చిన్న కుమార్తెను మున్సిపల్ కార్పొరేషన్ డెప్యూటీ మేయర్ గా చేసి కార్పొరేషన్ సొమ్మును దోచుకున్నారని వైసీపీ నేతలే ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలే మొన్నటి ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోవడానికి కరణమనే వాదనలూ ఉన్నాయి. విజయనగరం జిల్లా చరిత్రలో ఎన్నడూ లేనంతగా ప్రత్యర్థి అదితి గజపతిరాజు ఆయనపై 60 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలిచారు. అదంతా కొలగట్ల అవినీతి ఫలితమే అంటున్నారు.గత ప్రభుత్వంలో డిప్యూటీ స్పీకర్ అయిన తర్వాత సారు చేసిన అతి అంతా ఇంతా కాదు. డిప్యూటీ స్పీకర్ పదవి రాగానే విజయనగరంలో ర్యాలీ నిర్వహించి హెలీకాప్టర్ నుండి పూలు జల్లించుకున్న ఘనత ఆయనది. ఆ తర్వాత ప్రెస్ మీట్‌ల మీద ప్రెస్ మీట్‌లు పెట్టి విజయనగరంలో ఉన్న అశోక్ గజపతిరాజు నుంచి అమరవతిలో ఉన్న చంద్రబాబు , పవన్ కళ్యాణ్ లను ఆయన తిట్టని తిట్టు లేదంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా జగన్ మెప్పు కోసం పవన్‌కళ్యాణ్ పై ఒక రేంజ్లో రెచ్చిపోయారు.తాను సరిపోను అన్నట్లు మాజీ మంత్రి బొత్స నుండి ఎంపి , ఎమ్మెల్యేలను తన ఇంటికి పిలిపించి మరీ ప్రెస్ మీట్‌లు పెట్టించి తిట్టించేవారు. చంద్రబాబును సీఎం ను చేయడానికె పవన్ కళ్యాణ్ ఆరాటం అంటూ హేళన చేసిన సందర్భాలూ ఉన్నాయి. పవన్ కళ్యాణ్ కి రాజకీయం అంటే తెలుసా అంటూ చులకనగా మాట్లాడిన సందర్భాలు కోకొల్లలు స్పాట్ ఇతే ఇదంతా ఇప్పుడెందుకు అంటే.. సారు ఇపుడు జనసేనలోకి చేరేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారట. ఎలాగైనా గాజు గ్లాసు గూటికి చేరాలని ప్రదక్షిణలు చేస్తున్నారంట.అయితే, ఇదంతా తన రాజకీయ భవిష్యత్తు కోసం కాదంట.. విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ అయిన తన చిన్న కుమార్తె కొలగట్ల శ్రావణి రాజకీయ భవిష్యత్ కోసమే అంటున్నారు. మొన్న ఎన్నికల్లోనే కుమార్తెను రంగంలోకి దింపుదామని అనుకున్నప్పటికీ జగన్ దానికి ఒప్పుకోలేదంట. అయితే కొలగట్ల దాయదులు అవనాపు , గురాన కుటుంబాలు ఇప్పటికే జనసేనలో చేరడం , కూటమి ప్రభుత్వంలో భాగస్వాములు కావడంతో స్వామికి నిద్ర పట్టడం లేదట. ఎలాగైనా జనసేనలో చేరి దాయదులకు చెక్ పెట్టడంతో పాటు నియోజకవర్గంలో జనసేనకి పెద్ద దిక్కుగా మారాలని ఉవ్విళ్లూరుతున్నారట. స్వామి జనసేనలో చేరేందుకు తీవ్రంగా ప్రయత్తిస్తుండటంతో రామేశ్వరం పోయినా శనీశ్వరం వదలడం లేదని అవనాపు, గురాన ఫ్యామిలీలు తెగ ఇదైపోతున్నాయంట. కానీ కొలగట్ల చెరికకు జనసేన ముఖ్య నాయకులు ఇప్పటికే ససేమిరా అన్నారనే టాక్ నడుస్తోంది. దీంతో స్వామి రూటు మార్చి అమెరికాలో ఉద్యోగం చేసుకుంటున్న పెద్ద అల్లుడుతో మంతనాలు జరుపుతున్నారట. పెద్ద అల్లుడు ద్వారా జనసేన కీలక నాయకుడు నాదెండ్ల మనోహర్ కి రాయబారాలు పంపుతున్నారంట.గత మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 50 కి 48 డివిజన్లలో వైసీపీ గెలిచింది.. అప్పటి నుంచి నిన్న మొన్నటివరకు కార్పొరేషన్‌ను ఒంటి చేత్తే శాసించారాయన ? అలాంటాయన ఓటమి తర్వాత ఇల్లు కదలడం లేదు సరికదా , ఎవ్వరినీ రానివ్వడం లేదంట.

## వ్యాపార రంగంలో రతన్ టాటా వంటి వారు ఎంతో అరుదు



-మొదటిపేజీ తరువాయి

ఎల్లప్పుడూ దేశం గురించే మాట్లాడేవారని, తన చేతల ద్వారానూ ఆ విషయాన్ని నిరూపించుకున్నారని చంద్రబాబు వివరించారు. వ్యాపార రంగంలో రతన్ టాటా వంటి వారు అరుదుగా కనిపిస్తుంటారని పేర్కొన్నారు. ఓవైపు వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తూనే, మరోవైపు తన జీవితాంతం సామాజిక కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. ప్రపంచ ముఖచిత్రంపై భారత్ కనిపించేలా చేశారని, ఓ పారిశ్రామికవేత్తగా ఆయనకు అమోఘమైన విజన్ ఉందని చంద్రబాబు తెలిపారు. 100 దేశాల్లో టాటా గ్రూపు విస్తరించిందంటే అందుకు రతన్ టాటా కార్యదీక్షే కారణమని అన్నారు. ఏ అంశంలో చూసినా ఏదో ఒక టాటా సంస్థ కనిపిస్తుందని, రతన్ టాటా గొప్పదనం గురించి వివరించడానికి అదే నిదర్శనమని పేర్కొన్నారు. డబ్బు సంపాదించడమే పరమావధిగా పెట్టుకోకుండా, నైతిక బాధ్యతగా ఆ డబ్బును ప్రజల కోసం ఖర్చు చేయడం రతన్ టాటా మంచి మనసును చాటుతుందని వివరించారు. తిరుపతిలో క్యాన్సర్ ఆసుపత్రి ప్రారంభించాలని కోరితే, వెంటనే ఆ పని చేశారని చంద్రబాబు వెల్లడించారు. హైదరాబాదులోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి కూడా ఆర్థికసాయం చేశారని తెలిపారు. రతన్ టాటా భావజాలం ఎప్పటికీ నిలిచి ఉంటుందని అన్నారు. యావత్ పారిశ్రామిక రంగాన్ని ఒక వ్యక్తి ఎలా మార్చివేశాడన్న దానికి రతన్ టాటానే ఉదాహరణ అని కీర్తించారు. అటువంటి మహనీయుడైన రతన్ టాటా మరణం తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన ఘనతర వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందని పిలుపునిచ్చారు.

**రతన్ టాటా భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్**

ప్రఖ్యాత వ్యాపారవేత్త రతన్ టాటా పార్థివదేహాన్ని ముంబయిలోని నారిమన్ పాయింట్ వద్ద ఉన్న నేషనల్ సెంటర్ ఫర్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ (ఎన్సీపీఏ)కి తరలించారు. ఈ క్రమంలో, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కూడా రతన్ టాటా భౌతికకాయాన్ని కడసారి వీక్షించి, ఆ దిగ్గజ వ్యాపారవేత్తకు నివాళులు అర్పించారు. టాటా కుటుంబ సభ్యులు చంద్రబాబు, ఆయన తనయుడు లోకేశ్ లకు వెన్నంటి ఉండి, రతన్ టాటా భౌతికకాయం ఉన్న ప్రదేశానికి తీసుకెళ్లారు. అనంతరం చంద్రబాబు... రతన్ టాటా భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచారు.

## సూర్యప్రభ వాహనంపై బద్రి నారాయణుడి అలంకారంలో మలయప్పస్వామి దర్శనం



-మొదటిపేజీ తరువాయి

ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. సూర్యప్రభ వాహనంలో స్వామివారిని దర్శిస్తే ఇతోధిక భోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని వెల్లడించారు. ఈ సందర్భంగా వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించారు.


**సూర్యప్రభ వాహనం – ఆయురారోగ్యప్రాప్తి**

సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్యప్రదాత. ఔషధీపతి అయిన చంద్రుడు కూడా సూర్యతేజం వల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నారు. ఈ ఉత్సవంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్యప్రభ, సూర్యమండల మధ్యవర్తి శ్రీమన్నారాయణుడే. అందుకే సూర్యున్ని సూర్యనారాయణుడు అని కొలుస్తున్నాం. సూర్యప్రభ వాహనంలో స్వామివారిని దర్శిస్తే ఇతోధిక భోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయి. రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనంపై శ్రీమలయప్పస్వామివారు అనుగ్రహిస్తారు. వాహన సేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో జె.శ్యామల రావు దంపతులు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవోలు శ్రీమతి గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

**అక్టోబరు 11న రథోత్సవం**

బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన శుక్రవారం ఉదయం 7 గంటలకు స్వామివారి రథోత్సవం వైభవంగా జరుగనుంది.

## ఏపీలో కొత్త మద్యం దుకాణాలకు వెల్లువెత్తిన దరఖాస్తులు..



ఏపీ ప్రభుత్వం ఇటీవల కొత్త మద్యం పాలసీ తీసుకొచ్చిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా కొత్త మద్యం దుకాణాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తోంది. ఇక ఒక్కో దరఖాస్తుకు నాన్ రిఫండబుల్ ఫీజు కింద రూ.2లక్షలు వసూలు చేస్తోంది. దీంతో ఏపీ సర్కార్ ఖజానాకు భారీ ఆదాయం వచ్చి చేరింది. బుధవారం రాత్రి వరకు మొత్తం 57,709 దరఖాస్తులు రాగా.. ఫీజు రూపంలో రూ. 1154. 18 కోట్ల ఆదాయం సమకూరింది. ఇవాళ, రేపు కూడా దరఖాస్తులకు అవకాశం ఉంది. దీంతో మరో 40వేల వరకు దరఖాస్తులు రావొచ్చని ఎక్సైజ్ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ఎన్‌టీఆర్ జిల్లా వత్సవాయిలో రెండు దుకాణాలకు అత్యధికంగా 217 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అలాగే అత్యధికంగా ఎన్‌టీఆర్ జిల్లాలో 4,420, ఏలూరులో 3,843, విజయనగరంలో 3,701 దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,396 దుకాణాలు ఉన్నాయి. ఇక వచ్చిన దరఖాస్తుల నుంచి లాటరీ తీసి, దుకాణదారులను ఎంపిక చేస్తారు. 16 నుంచి దుకాణాలను కేటాయిస్తామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఆ రోజు నుంచే కొత్త మద్యం పాలసీ అమలులోకి వస్తుంది.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# చెంచుల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు చర్యలు

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, అక్టోబర్ 10)
చెంచుల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. యర్రగొండపాలెం మండలం, గింజివారిపల్లె పంచాయతీ, అల్లిపాలెం చెంచు గూడెంలో సార్డ్స్ ఆధ్వర్యంలో రూ. 26 లక్షలతో నిర్మించిన బాల ప్రకాశ భవనంను గురువారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాల ప్రకాశ భవనం పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంత చెంచుల విద్యా ప్రమాణాలు మెరుగుపర్చేందుకు సార్డ్స్ సంస్థ కృషి అభినందనీయమన్నారు. చెంచుల జీవన ప్రమాణాలు అభివృద్ధి పరచడానికి, వారికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జన్‌మన్ కార్యక్రమం కింద అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుచున్నదన్నారు.



అల్లిపాలెం చెంచు గూడెంలో పర్యటించడం జరిగిందని, పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని గ్రామస్తులు కోరడం జరిగిందని, అలాగే విద్యార్థులు చదువుకునేందుకు వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని గూడెం ప్రజలు కోరడం జరిగిందని తెలిపారు. గూడెం ప్రజలు తెలిపిన సమస్యలను పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. గంజివారి పల్లె సర్పంచ్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ సార్డ్స్ సంస్థ రూ. 26 లక్షలతో బాల ప్రకాశ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ అల్లిపాలెం చెంచుగూడెంలో 74 కుటుంబాలు జీవనం సాగిస్తున్నారని, వీరికి పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ గూడెంలో వసతి గృహం లేకపోవడంతో పిల్లలు విద్యకు దూరం అగుచున్నారన్నారు. గంజివారిపల్లె నుండి ఈ గూడెంకు సుమారు ఏడు కిలోమీటర్ల దూరం వుందని, రోడ్డుకు మరమత్తులు చేపట్టాల్సిన అవసరం వుందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. 40 కుటుంబాలకు అంత్యోదయ కార్డులు మంజూరు చేయాల్సి ఉందని అలాగే కమ్యూనిటి హెల్త్ సెంటర్ ను ఏర్పాటుచేయాలని, సార్డ్స్ వారు నిర్మించిన బాల ప్రకాశ భవనంనకు ఉపాధి హామీ పథకం నిధులతో కాంపౌండ్ వాల్ నిర్మించాలని పలు సమస్యలను కలెక్టర్ గారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అల్లిపురం చెంచుగూడెం వాసులు పలు సమస్యలను జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకొనివస్తూ వినతులను సమర్పించడం జరిగింది. తొలుత జిల్లా కలెక్టర్, కుడుముల బయన్న ఇంటిని సందర్శించి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. మాకు పక్కా ఇల్లు మంజూరు చేయాలని, అలాగే మా పిల్లలు చదువుకునేలా వసతి (తరువాయి 4లో...)

# భారీగా బాణాసంచా స్వాధీనం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 10)
అనుమతి లేకుండా ఇండస్ట్రియల్ ఎస్టేట్ డిజైన్ డిజైన్ ప్లేట్ ఫ్యాక్టరీలో తరలిస్తున్న బాణాసంచా వాహనాలను మార్కాపురం పట్టణ ఎస్ఐ సైదుబాబు అదుపులోకి తీసుకున్నారు. సుమారు రూ. 3.5 లక్ష విలువచేసే వివిధ రకాల (తరువాయి 4లో...)



# పిల్లాడు కొంచెం..బండి ఘనం



(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 10)
కంభం పట్టణంలో మైనర్ బాలురులు పెద్ద పెద్ద వాహనాలు తీసుకొని రోడ్లపై నడుపుతున్నా వీళ్ళకి ఆపే నాథుడే లేడు. అసలే రోడ్డు ప్రమాదాలు విపరీతంగా పెరుగుతున్నా కనీసం వయసు కూడా చూడకుండా పెద్ద వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపిస్తున్న తల్లితండ్రులు. ఎదురుగా వాహనం ఎదురైనా బండిని ఆపుకొనే శక్తి వీళ్లకు ఉండదు. కేవలం లైసెన్స్, హెల్మెట్ గురించి చలానాలు రాస్తారు కాని ఇంత చిన్న పిల్లలు వీళ్ళకి సరిగా 15సంవత్సరాలు కూడా నిండని వీళ్ళు ఇలా రోడ్లపై వాహనాలు నడుపుతుంటే వీళ్ళను ఎందుకు వదిలేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇలా చిన్న పిల్లలను వాహనాలు ఇస్తున్న వీళ్ళ తల్లితండ్రులకు ముందుగా కౌన్సిలింగ్ ఇచ్చి రోడ్డు ప్రమాదాలు అరికట్టాలని స్థానిక ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా


(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, అక్టోబర్ 10)
రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా , వైద్యులకు సూచించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా యర్రగొండపాలెం కమ్యూనిటి హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఎన్‌టి ఆర్ వైద్య సేవల కౌంటర్‌ను, రోగుల రిజిస్ట్రేషన్ రూమును సందర్శించి రిజిస్ట్రేషన్ రికార్డ్సను, స్త్రీ లు, పురుషుల సర్జికల్ వార్డులను, డయాలసిస్, క్యాజువాలిటి రూములను, అత్యవసర సేవా విభాగాన్ని, కాన్పులు, పిల్లల వార్డులను, నవజాత శిశు సంరక్షణ కేంద్రంను, ఐటిడిఎ ప్రత్యేక వార్డును తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా

4



# శ్రీవారిని దర్శించుకున్న మాగుంట కుటుంబం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 10)
తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, సతీమణి గీతాలతారెడ్డి, యువనాయకులు మాగుంట రాఘవరెడ్డి, సతీమణి చందనారెడ్డి, కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు.





# చెంచుల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు చర్యలు






గృహం ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ అంగన్ వాడి కేంద్రాన్ని, న్యూట్రి గార్డెన్ ను పరిశీలించడం జరిగింది. మొత్తం ఈ కేంద్రంలో 24 మంది పిల్లలు వున్నారని, ఇందులో 15 మంది పిల్లల వివరాలు ఆన్ లైన్ లో వున్నాయని, 9 మందికి ఆధార్ కార్డు లేక వారి వివరాలు ఆన్‌లైన్‌లో లేవని, అందువలన వీరికి పౌష్టికాహారం అందించడంలో ఇబ్బందిగా ఉంటుందని సిడిపిఓ పద్మ, కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, వెంటనే ఈ గూడెంలో ప్రత్యేకంగా ఆధార్ కేంద్రాన్ని పెట్టి ఆధార్‌కార్డు లేని వారి వివరాలు నమోదు చేసి ఆధార్‌కార్డులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎంపిడిఓను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎంపిడిఓ శ్రీనివాసరావు, తహశీల్దార్ బాల కిషోర్, చైల్డ్ బిలీవ్ సంస్థ కంట్రీ డైరెక్టర్ నాన్సీ, సార్డ్స్ పిడి సునీల్ కుమార్, ఐసిడిఎస్ సిడిపిఓ పద్మ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## భారీగా బాణాసంచా స్వాధీనం



టపాసులను ఆయన స్వాధీనం చేసుకున్నారు. చిలకలూరిపేట నుంచి అశోక్ లేలాండ్ వాహనాల్లో మార్కాపురం తరలిస్తుండగా తమకొచ్చిన సమాచారం ప్రకారం పట్టుకున్నట్లు డీఎస్పీ నాగరాజు గురువారం సాయంత్రం విలేకరుల సమావేశంలో తెలిపారు. నిబంధనల ప్రకారం అనుమతి లేకుండా తరలించినా స్టాక్ ఉంచినా చర్యలు ఉంటాయని డీఎస్పీ హెచ్చరించారు. అనంతరం ఐదు మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మార్కాపురం డివిజన్లో ఎవరైనా దీపావళి టపాసులు అనుమతి లేకుండా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పి షాప్ యజమానులకు హెచ్చరికలు జారీ చేశారు. ఈ సమావేశంలో పట్టణ ఎస్ఐ సైదులు బాబు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

కలెక్టర్ ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై ఆరా తీశారు. ఆసుపత్రి లో వైద్య సేవలు ఎలా అందుతున్నాయి, వైద్యులు సక్రమంగా చూస్తున్నారా అని రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, వైద్యులకు సూచించారు. ఆసుపత్రికి కొంత భాగం కాంపౌండ్ వాల్ నిర్మించాల్సి వుందని, అలాగే ఆసుపత్రి ఆవరణలో లెవలింగ్ చేయాల్సి ఉందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ యదీద్యా, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ వెంట మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, తహశీల్దార్ బాల కిషోర్, ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ యదీద్యా, ఇతర అధికారులు ఉన్నారు. తొలుత యర్రగొండపాలెంలో నూతనంగా నిర్మించిన రైతుబజార్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రైతుబజార్ ఆవరణలో లెవలింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ మార్కెటింగ్ శాఖ ఎడి ఉపేంద్ర కుమార్‌ను ఆదేశించారు.







## దుర్గాదేవిగా శ్రీ రాజేశ్వరి దర్శించుకున్న వేలాదిమంది భక్తులు

### క్యూ లైన్‌లో నిలబడి అమ్మవారిని దర్శించుకున్న భక్తులు





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 10)**

నెల్లూరు పట్టణంలోని ప్రముఖ దేవస్థానం అయిన శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం రాజరాజేశ్వరి అమ్మవారు దుర్గాదేవి అలంకారంతో భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పట్టణంలోని వందలాదిమంది భక్తులు గంటల తరబడి క్యూ లైన్ లో నిలబడి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి, అసిస్టెంట్ కమిషనర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా సామాన్య భక్తులకు కూడా దర్శనం అయ్యే విధంగా ఏర్పాట్లు చేశారు. వచ్చిన భక్తులకు ఉచిత అన్నదానం ఏర్పాటు కూడా చేశారు.

## ఆ కథనాలు వాస్తవం లేదు

### నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 10)**

కొత్త మద్యం పాలసీ విధానంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు మద్యం షాపులో ఏర్పాట్లు వారికి సహకరించారని కొన్ని పత్రికల్లో వచ్చిన వాటిని తాను ఖండిస్తున్నానని గురువారం పత్రిక విలేకరుల సమావేశంలో తెలిపారు. తమ కార్యకర్తలు ఎవరికి మంత్రి నారాయణ ఎవరికి సహకరించలేదని అటువంటి నమ్మవద్దని ఆయన తెలిపారు. కేవలం ఒక పాలసీ మీదనే పోయి లాటరీ విధానం మీదనే మద్యం షాపులు లాటరీ వేసుకున్న వారు దక్కించుకుంటారని ఆయన కళాఖండిగా చెప్పారు.

# ఉత్పత్తి ధరకే నిత్యావసర సరుకులు అందించేలా చర్యలు

## జాయింట్ కలెక్టర్ కార్తీక్







**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 10)**
వినియోగదారులపై భారం పడకుండా అన్ని మండల కేంద్రాల్లో ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసి ఉత్పత్తి ధరకే నిత్యావసర సరుకులను ప్రజలకు అందించేలా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ అధికారులకు సూచించారు. గురువారం ఉదయం కలెక్టరేట్లోని శంకరన్ సమావేశం మందిరంలో జిల్లాస్థాయి ధరల స్థిరీకరణ కమిటీ సమావేశం జేసీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పామాయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్, ఎర్రగడ్డలు, టమోటాల ధరల పెరుగుదలను అదుపులో ఉంచేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని హెూల్ సేల్, రిటైల్ వర్తకులతో మాట్లాడి ఇన్వాయిస్ ధరకే పామాయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్ కొనుగోలు చేసి ఎటువంటి ఆదాయం లేకుండా ఉత్పత్తి ధరకే ప్రజలకు అందేలా చూడాలన్నారు. మండల కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక దుకాణాల్లో పామాయిల్, సన్ఫ్లవర్ ఆయిల్ తో పాటు ఉల్లిపాయలు, కందిపప్పు, మినపప్పు కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. ధరల పెరుగుదల సందర్భంగా వ్యాపారులు వినియోగదారులను మోసం చేయకుండా ఖచ్చితమైన తూకం అందించేలా తూనికల కొలతల శాఖల అధికారులు తనిఖీలు ముమ్మరంగా చేపట్టాలన్నారు. హెూల్ సేల్, రిటైల్ ట్రేడర్లు కూడా ధరల పెరుగుదలను అదుపులో ఉంచేందుకు సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటరమణ, మార్కెటింగ్ ఎడి అనిత, లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ ఐజాగ్, సివిల్ సప్లయిస్ డిఎం లక్ష్మీ నరసింహారావు, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, హెూల్ సేల్, రిటైల్ వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తితోనే ముక్తి

### శ్రీగిరి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తుల నుండి అపూర్వ స్పందన
### భక్తి మార్గ విశిష్టతను వివరించిన పొన్నూరు వెంకట శ్రీనివాసులు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 10)**
ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాల ప్రత్యేక కార్యక్రమాలు గురువారం ప్రారంభమైనాయి. జగముల నేలే బ్రహ్మాండ నాయకుడు కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకోవడంతో పాటు భక్తితో స్మరించుకున్నారు. ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీవారికి తోమాల సేవతో పాటు తులసి దళాలతో సహస్రనామార్చన నిర్వహించారు. సాయంత్రం హనుమంత వాహనం పై ఉభయ దేవేరులతో కొలువుదీరిన శ్రీవారిని భక్తులు నేత్రపర్వంగా దర్శించుకుని పులకిత గాత్రులయ్యారు. భక్త జన పరిరక్షకుడైన శ్రీవారికి భక్త్యంజలులు సమర్పించారు. భక్తుల గోవింద నామ స్మరణతో శ్రీగిరి ప్రతిధ్వనించింది. ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు శ్రీవారికి నిర్వహించే బ్రహ్మోత్సవాలు వాహన సేవల ప్రాముఖ్యతతో పాటు నవ విధ భక్తి మార్గాల గురించి చక్కగా వివరించారు. తనను ఆశ్రయించిన భక్తుల పాపాలను తొలగించి కోరిన వరాలను అనుగ్రహించే కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని భక్తులు నియమ నిష్ఠలతో ఆరాధించి స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మి కుమారి పొన్నూరు వెంకట శ్రీనివాసులును ఘనంగా సత్కరించారు. శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి శరన్నవ రాత్రి ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం సాయంత్రం 7 గంటలకు శ్రీవారికి ఊంజల సేవ..శ్రీగిరి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు వివిఎస్ వినోద్ కుమార్ చే భక్తి సంగీత విభావరి జరుగుతాయని శ్రీగిరి దేవస్థానం నిర్వహకులు తెలిపారు.

# బెదిరింపులకు ఆస్కారం లేదు

### స్వచ్ఛందంగా అప్లికేషన్ వేసుకోవచ్చు
### మీడియా సమావేశంలో ఏఈఎస్ బాలయ్య



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, అక్టోబర్ 10):**
మార్కాపురంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఏఈఎస్ దాసరి బాలయ్య గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నూతన మద్యం పాలసీ టెండర్లను ఆన్లైన్,ఆఫ్ లైన్ లలో అప్లై చేసుకోవచ్చు..కేవలం 5 నిమిషాల్లో టెండర్లు వేయవచ్చన్న అన్నారు. రాష్ట్రంలో టెండర్లు వేయడం కోసం రేపు సాయంత్రం వరకు సమయం ఉందన్నారు. గతంలో మద్యం వ్యాపారం చేసిన వాళ్లు వారి స్వార్థం కోసం టెండర్ల పై అపోహలు సృష్టిస్తున్నారని,మద్యం టెండర్లపై వస్తున్న పుకార్లలో వాస్తవం లేదన్నారు. తప్పుడు పుకార్లు పుట్టించినవారిపై కఠిన చేర్యలు తీసుకుంటామని తెలిపారు. మద్యం విధానంపై ప్రభుత్వం పూర్తి పారదర్శకంగా ఉందని బ్రోకర్ మాటలు నమ్మొద్దని హెచ్చరించారు. ఈనెల 14న కలెక్టర్ ఆధ్వర్యంలో నిష్పక్షపాతంగా లాటరీ తీయడం జరుగుతుందని తెలిపారు. లైసెన్స్ వచ్చినవారికి అన్ని శాఖల అధికారులు రక్షణ కల్పిస్తారన్న అన్నారు. ఎవరైనా సరే టెండర్లు స్వేచ్ఛగా వేసుకోవచ్చని మిడియా సమావేశంలో తెలిపినారు. ఒక్కో షాపు ఏరియాలలో 10 అప్లికేషన్ల లోపు వస్తే రీ నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉండవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి, ఎస్ఐ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పేదింట ఆణిముత్యం

### ప్రతిభకు పట్టం
### ఏపీ నుంచి తెలంగాణకు ఉపాధ్యాయుడిగా ఎంపిక



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్ఛార్జి, అక్టోబర్ 10)**
కలలు కనండి వాటిని సహకారం చేసుకోండి అన్న మాజీ రాష్ట్రపతి దివంగత అబ్దుల్ కలాం మాటలను స్ఫూర్తిగా తీసుకొని పశ్చిమ ప్రకాశంలోనే ఓ పేరు ఏంటో పుట్టిన విద్యా కుసుమం ఆ మాటలను నిజం చేశాడు. అందరూ లక్ష్యం కోసం పోరాడాలని అనుకోని వదిలేస్తుంటారు. కానీ తన జీవితాశయం కోసం నాన్ లోకల్ కింద ఏపీ నుంచి తెలంగాణలో సమాజంలోని గుర్తింపు పొందిన వృత్తి అయినా ఉపాధ్యాయ పోస్టుకు ఎంపికయ్యాడు. అతనే ప్రకాశం జిల్లా కురిచేడు మండలంలోని పడమట కాశీపురం గ్రామానికి చెందిన సాదం ఏడుకొండలు తల్లిదండ్రులు నాసరయ్య,అచ్చమ్మ దంపతులకు 1996 లో ఓ సాధారణ కుటుంబంలో జన్మించాడు. గత ఆరు ఏడు సంవత్సరాలు నిరంతరం కష్టపడి తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగం సాధించినందుకు సంతోషంగా ఉందన్నారు. సహకరించిన తల్లిదండ్రులకు స్నేహితులకు మరియు కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ తన విజయానికి నిరంతరం కృషిచేసి రాత్రనకా పగలనకా కష్టపడి పనిచేసి తనను ప్రయోజకుడిని చేసినందుకు తల్లిదండ్రులు అచ్చమ్మ, నాసరయ్యకు ఈ టీచర్ పోస్టు అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నాడు. ఈ సందర్భంగా అతని సతీమణి శ్రావణి, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అభినందనలు తెలియజేశారు.

# కంభం సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన అరుణ్ దీప్




**(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 10)**
కంభం సర్కిల్ ఇన్స్పెక్టర్గా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన కె మల్లికార్జునను గురువారం మధ్యాహ్నం సర్కిల్ పోలీసు కార్యాలయంలో దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్దీప్ కలిసి శాలువా కప్పి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. అరుణ్ దీప్తో పాటు దళిత సంక్షేమ సంఘం సంఘం నాయకులు రామకృష్ణ, దినేష్ పాల్గొన్నారు.

# సూర్యప్రభ వాహన సేవలో ఎంపీ మాగుంట



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 10)**
తిరుమలలోని సూర్యప్రభ వాహన సేవలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ తండ్రి వెంకట కృష్ణారావు జన్మదిన వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, అక్టోబర్ 10)**
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ తండ్రి దామచర్ల వెంకట కృష్ణారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా వల్లూరమ్మ టెంపుల్లో పూజలు చేసిన అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దామచర్ల కుటుంబ సోదరులు జనార్ధన్, శ్రీమన్నారాయణ, మల్లికార్జున రావు, సత్యనారాయణ (సత్య), సోదరి అన్నపూర్ణమ్మ తోపాటు సత్య తల్లిదండ్రులు దామచర్ల పూర్ణచంద్రరావు, విజయలక్ష్మి , దామచర్ల జనార్ధన్ సతీమణి నాగసత్యలత, కుమార్తెలు పాల్గొన్నారు. ఇతర నియోజకవర్గాల నుండి దామచర్ల అభిమానులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# నాయుడుపేట రైల్వేస్టేషన్లో కోతుల బెడద





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 10)**
నాయుడుపేట రైల్వే స్టేషన్లో కోతుల బెడదతో ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణీకులు వాపోతున్నారు. రైలు కోసం వేచి ఉండే సమయంలో ఆదమరిస్తే చాలు ప్రయాణీకుల వద్ద ఉండే తినుబండారాల సంచులను ఇట్టే మాయం చేస్తున్నాయి. మరో పక్క ఈ కోతులు ఎక్కడ దాడి చేస్తాయోనని ఆందోళన చెందుతున్నట్లు వారు తెలిపారు. ఇకనైనా రైల్వే అధికారులు కోతుల బెడద నుంచి కాపాడాలని కోరుతున్నారు.

# బీసీ బాలుర వసతి గృహాన్ని మోడల్ విద్యాసంస్థగా తీర్చిదిద్దేందుకు కృషి

## జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్







**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 10)**

ఎంతో పేరు ప్రఖ్యాతలు గల మహమ్మదాపురం బీసీ బాలుర వసతి గృహాన్ని మోడల్ విద్యాసంస్థగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం పొదలకూరు మండలం మహమదాపురం దొడ్ల శంకరమ్మ బీసీ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ పరిశీలించారు. దాతలు దొడ్ల కుటుంబ సభ్యులు సొంత నిధులతో ఇంత పెద్ద పాఠశాలను ఈ గ్రామంలో నిర్మించడం జిల్లాకే గర్వకారణంగా ఆయన కొనియాడారు. ప్రభుత్వం పరంగా అవసరమైన నిధులను సమకూర్చి ఈ విద్యా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తామని కలెక్టర్ చెప్పారు. బీసీ బాలుర వసతి గృహం ఆవరణలో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహం, సమీపంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యా సంస్థలను అన్నింటినీ కలిపి అన్ని వసతులతో మోడల్ విద్యా సంస్థగా తీర్చిదిద్దేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు కలెక్టర్ చెప్పారు. విద్యార్థులకు అవసరమైన ల్యాబ్స్, క్రీడా ప్రాంగణాలు ఇతర మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు చేపడతామని కలెక్టర్ చెప్పారు. గ్రామస్తులందరూ కూడా ఈ గొప్ప కార్యక్రమంలో తమ వంతు సహకారం అందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. తొలుత బీసీ బాలల వసతి గృహంలో నిర్మించిన నూతన భవన నిర్మాణాలను దాత దొడ్ల శేషారెడ్డి తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి ప్రసూన, ఇన్చార్జి హెచ్ఎం సునీత, విద్యా కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

# మూల నక్షత్రం పరమపవిత్రమైంది

## ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 10)**

దేవీశరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా వాక్కుల తల్లి సరస్వతి మాత జన్మనక్షత్రం అయిన మూల నక్షత్రం పరమపవిత్రమైందని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. మూలనక్షత్రాన్ని పురస్కరించుకొని మూలనక్షత్రం విశిష్టతపై ప్రసంగించారు. అమ్మ అనుగ్రహంతో మహాకవి కాళిదాసు, తెనాలి రామకృష్ణ కవి, మూకశంకరులు జగద్విఖ్యాతమయ్యారన్నారు. కేశవస్వామిపేటలోని చెన్నకేశవస్వామి దేవస్థానంలో మంత్రిప్రగడ నరసింహారావు స్మృత్యర్థం, మంత్రి ప్రగడ ఆధ్యాత్మిక పీఠం వారు ఏర్పాటు చేసిన త్రయాత్మిక ఉపన్యాస యజ్ఞం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులుని నిర్వాహకులు మంత్రి ప్రగడ వెంకట సత్య ప్రసాద్, ఈఓ రావెళ్ళ శివంకర్ స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించి వేద ఆశీర్వచనం అందచేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య గాయకులు ఐ.మురళీకృష్ణ, సాహితీసుధ ప్రధానకార్యదర్శి పాలూరి శివప్రసాద్, జిల్లా సంగీత కళాకారుల సమాఖ్య అధ్యక్షురాలు ఎల్చూరి అనంతలక్ష్మి, ఓరుగంటి ప్రసాద్, జానకీరాం, మా మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు కోతతో తప్పని తిప్పలు

**ప్రతి రోజు రాత్రి 11 నుంచి తెల్లవారుజామున 3 గంటల వరకు కరెంటు కట్**
**సూళ్లూరు, నాగరాజుపురం, కావలి వీధిలలో కరెంటు కోతతో తప్పని తిప్పలు**
**కరెంట్ అధికారులకు ఫోన్ చేసిన స్పందించిన అధికారులు,**
**ఫోన్ నెంబర్ బ్లాక్‌లో పెడుతున్న వైనం**
**రెండు నెలలుగా ఇదే తంతు**
**పట్టించుకోని అధికారులు**

**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇన్‌ఛార్జి, అక్టోబర్ 10)**



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం సబ్ స్టేషన్ పరిధిలోని సూళ్లూరు నాగరాజపురం కావలి వీధి కొన్ని రోజులుగా కరెంటు కోతలతో ప్రజల అగచాట్లు పడుతున్నారు. కరెంటు కోతలకు పగలు రాత్రి తేడా లేకుండా కరెంటు తీసేస్తున్నారని చిన్నపిల్లలు, వృద్ధులు ఉక్కపోతలతో ఇబ్బంది పడుతున్నారని స్థానిక ప్రజలు తమ ఆవేదనను తెలియజేస్తున్నారు. కరెంటు కోతలకి ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఇష్టా రీతిగా కరెంట్ తీసివేస్తున్నారని త్రాగు నీరు పట్టుకోడానికి కూడా సరిగా కరెంటు అందించట్లేదని కరెంటు కోత వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. సూళ్లూరు నాగరాజు పురం కావలి వీధిలో గత కొన్ని రోజులుగా చిన్నపాటి గాలి వీచిన కరెంటు కట్ చేస్తున్నారని,ముఖ్యంగా రాత్రి పూట కరెంటు లేక రాత్రి మొత్తం జాగారం చేస్తూ చిన్నపిలలతో నిద్రలేని రాత్రులు గడపాల్సి వస్తుందని స్థానికులు తెలియజేస్తున్నారు. ఉన్నతధికారులు చొరవ తీసుకుని కరెంటు కోత సమస్యను త్వరిత గతిన పరష్కరించాలని కోరారు.

# దామిశెట్టి మల్లికార్జునరావుకు పరామర్శ

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 10)**

తెలుగుదేశం పార్టీ నాయకుల దాడిలో గాయపడ్డ వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి దామిశెట్టి సుధీర్ నాయుడు చిన్నాన్న అయిన వైసిపి నాయకులు మల్లికార్జునరావును నెల్లూరు కిమ్స్ హాస్పిటల్‌లో వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డితో కలిసి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సరికాదన్నారు. తెలుగుదేశం పార్టీ ఈ విధమైన దాడులను కొనసాగిస్తే భవిష్యత్తులో ఆ పార్టీకి విపత్కరమైన పరిస్థితులు ఎదురవుతాయని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఈ విధమైన దాడులు సరికాదన్నారు. ఏ ఒక్కరికి హాని చేయని సౌమ్యుడు మల్లికార్జునరావు అని, అలాంటి నాయకుడి పై టిడిపి నేతలు దాడి చేయడం సిగ్గుచేటన్నారు. దాడి చేసిన వారు భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ పాలనను ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. ఇదే విధంగా వారి వైఖరి కొనసాగితే ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురవక తప్పదన్నారు. ఇక నైనా తెలుగుదేశంపార్టీ ఇలాంటి దాడులకు స్వస్తి పలకాలని లేకుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అలాంటి వారికి తగిన గుణపాఠం చెబుతుందన్నారు.





# రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటు

## రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 10)**

రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటు అని రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం పారిశ్రామిక వేత్త మాత్రమే కాకుండా ఉన్నతమైన విలువలు కలిగిన వ్యక్తి టాటా అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఏ గ్రేడ్‌లో రావటటానికి అన్ని గ్రూపులు ముందుండాలి

## ఏపిఎం యల్ కోటేశ్వరరావు



**(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, అక్టోబర్ 10)**

స్థానిక స్త్రీ శక్తి భవనం వెలుగు డిఆర్‌డిఏ కార్యాలయంలో ఏపీఎం యల్ కోటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో మొత్తం 1022 గ్రూపులు 30 గ్రామ సంఘాలు ఉన్నాయి 2023 - 24 సంవత్సరం బ్యాంకు లింకేజీ టార్గెట్ రూ.25 కోట్లు గాను ఇప్పటి వరకు రూ.15 కోట్లు రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా స్త్రీ ది 4 కోట్ల టార్గట్ గాను 2 కోట్లు రుణాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం ఉమెన్స్ లెడ్ ఎంటర్ ప్రిసెస్ కింద మండలంలో 250 టార్గెట్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ స్కీం లో 35% సబ్సిడీ 55%బ్యాంకు లోన్స్ 10% లబ్దిదారులు వాటా తో మొత్తం 20 లక్షలు వరకు రుణాలు తీసుకోవచ్చు అని తెలిపారు. అదే విధంగా ఉన్నతి స్కీంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ఎస్సీ, ఎస్టీ లోని గ్రూపు సభ్యులకు చర్చి సిగ్నసైన్స్ రుణాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా మండలంలోని అన్ని గ్రూపులు ఏ గ్రేడ్‌లో రావడానికి అన్ని రుణాలు 100% రికవరీ చేయటానికి కృషి చేస్తానని తెలిపారు.

# శ్రీ దుర్గాదేవి అలంకారంలో అమ్మవారు



**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, అక్టోబర్ 10)**

ఈ నెల 10వ తేదీ గురువారం చీమకుర్తి గ్రామంలో శ్రీ గంగా పర్వత వర్ధిని సమేత శ్రీ సాక్షి రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానము నందు వెలిసియున్న శ్రీ కనకదుర్గ భవాని అమ్మవారి అలంకరణ శ్రీ దుర్గాదేవి అలంకారంలో అమ్మవారి దర్శనం ఇచ్చారు. దేవీ నవరాత్రుల్లో ఎనిమిదవ రోజున నేడు శ్రీ దుర్గాదేవి దేవి రూపంలో అమ్మవారు దర్శనమిస్తున్నారు. ఆ జగజ్జనని కరుణా కటాక్షం ప్రజలందరిపై ఉండి, కష్టాల చీకట్లు తొలిగిపోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# మహా స్వాప్నికుడు రతన్ టాటా మృతి

## దేశ పారిశ్రామిక రంగానికి తీరని లోటు

## డిసిసి అధ్యక్షులు షేక్ సైదా

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 10)**

మహా స్వప్నికుడు, భారతజాతి గర్వించదగ్గ పారిశ్రామిక దిగ్గజం అనేక కష్ట సమయాల్లో దేశ ప్రజలను ఆదు ఉన్నటువంటి మహా మానవతావాది, తన సంస్థ లాభాల లో 65% దేశ సంక్షే మానికి ఖర్చు పెట్టిన భరత జాతి ముద్దు బిడ్డ రతన్ టాటా మృతి చెందడం చాలా బాధాకరమని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేడు ఒక ప్రకటనలో తీవ్ర విచారాన్ని, సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు. భారతదేశం ఒక నిజమైన భారతీయుడునీ, దేశభక్తి గల ఒక మహనీయుడు నీ, సేవా భావం గల వ్యక్తిని కోల్పోయిందని, అలాంటి వారు సమాజంలో చాలా అరుదని సైదా అన్నారు. ఆయన నేటి తరానికి, యువ పారిశ్రామికవేత్తలకు ఆదర్శనీయుడని ఆయన అన్నారు. స్వర్గీయ రతన్ టాటాకి భారతరత్న పురస్కారమిచ్చి కేంద్ర ప్రభుత్వం గౌరవించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# వరద బాధితులకు ఆర్థిక సాయం చేసిన డ్వాక్రా గ్రూప్




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, అక్టోబర్ 10)**
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నివాసంలో గురువారం ఆయన చేతుల మీదుగా విజయవాడ వరద బాధితులకు డ్వాక్రా గ్రూప్ సభ్యులు ఆర్థిక సాయం అందించారు. పొదిలి మండల వెలుగు, డిఆర్‌డిఏ, డ్వాక్రా మహిళల ద్వారా వసూలు చేసిన రూ.1,01250ల సిఎం రిలీఫ్ ఫండ్‌కు చెక్ రూపంలో అందజేశారు. డ్వాక్రా గ్రూప్ సభ్యులందరూ కలిసి పూనుకొని విజయవాడ వరద బాధితులకు ఆర్థిక సహాయం చేయడం చాలా ఆనందంగా ఉందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఏపిఎం గోపాలకృష్ణను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఏరియా కో ఆర్డినేటర్ సుధాకర్, ఏపిఎం గోపాలకృష్ణ, సీసీలు రాజయ్య, వెంకటరెడ్డి, మండల విఓఏల కార్యదర్శి నజ్మ, మెహరున్నిషా, టీడీపీ మాజీ జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి బుచ్చి బాబు, తదితరులు పాల్గొన్నారు.

# రతన్ టాటా మృతికి ఎంపీ మాగుంట సంతాపం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 10)**
ప్రముఖ టాటా సంస్థల చైర్మన్ పద్మ విభూషణ్ రతన్ టాటా మృతికి సంతాపం తెలిపారు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి. రతన్ టాటా అనారోగ్య కారణంతో మృతి చెందడం ఎంతగానో కలచి వేసింది. ఎన్నో లక్షల మందికి జీవనోపాధి కల్పించిన గొప్ప వ్యక్తి అతను. అలాంటి గొప్ప వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుచూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

# ఇసుక ట్రాక్టర్‌ను అడ్డుకున్న స్థానికులు



**(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, అక్టోబర్ 10)**
పెళ్లకూరు మండలం చావలిలో బుధవారం రాత్రి రెండువర్గాల మధ్య వివాదం నెలకొంది. స్వర్ణముఖి నుంచి స్థానికులు ఎడ్లబండ్లతో ఇసుక తరలించేవారు. అయితే వారం రోజులుగా రాత్రి వేళల్లో ముగ్గురు వ్యక్తులు ఇసుకను ట్రాక్టర్లతో తరలించడంపై అభ్యంతరం వ్యక్తమైంది. దీంతో ఎడ్లబండ్ల యజమానులు ఓ ట్రాక్టర్ను అడ్డుకుని నిరసన తెలిపారు. ట్రాక్టర్ నిలిపేసిన స్థానికులు పోలీస్, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీ కేసుల్లో రిపోర్టులు పంపని తహసీల్దార్ల పై కలెక్టర్‌కు ఫిర్యాదు

## దళిత నేత నీలం నాగేంద్రరావు

## సి సెక్షన్ సిబ్బంది పై కలెక్టర్ మురళి ఆగ్రహం

## సమీక్షించాలని డీఆర్ఓకు ఆదేశం

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, అక్టోబర్ 10)**
ఎస్సీ, ఎస్టీ కేసుల్లో తహసిల్దార్లు రిపోర్టులు పంపడం లేదని, కలెక్టరేట్ సిబ్బంది రిలీఫ్ ఫైళ్ళు సర్కులేట్ చేయటంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు జిల్లా కలెక్టర్ మురళీకి ఫిర్యాదు చేశారు. గురువారం నీలం నాగేంద్రరావు కలెక్టర్ వెంకట మురళీని కలసి, ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఫైళ్ళ జాప్యంపై మాట్లాడారు. తేదీ 29-02-2024న కర్లపాలెంలో హత్యకు గురైన ఎస్టీ యానాది కులస్తుడు చల్లా పిచ్చయ్య కేసులో తహసిల్దార్ నేటికీ రిపోర్టు పంపలేదన్నారు. హతుడు పిచ్చయ్య కుటుంబాన్ని పరామర్శించి, కలెక్టరేట్కు రిపోర్ట్ పంపాల్సిన తహసిల్దార్ విధి నిర్వహణలో అలసత్వంతో ఉన్నారన్నారు. చల్లా పిచ్చయ్య కుటుంబ సభ్యులు రిలీఫ్ కోసం కలెక్టర్కు అర్జీ పెట్టుకుంటే, రిపోర్టు పంపాలని కలెక్టరేట్ కోరినా తహసిల్దార్ స్పందించలేదన్నారు. చల్లా పిచ్చయ్య హత్య కేసులో పోలీసులు 18 రోజులకే ఛార్జ్ షీట్ వేశారని, అయితే తహసిల్దార్ రిపోర్టు రాని కారణంగా రిలీఫ్ ఫైలు పెట్టడం లేదన్నారు. హత్య కేసులోనే 7 నెలలు దాటినా రిపోర్టు పంపడం లేదంటే, మిగిలిన కేసుల్లో రెవిన్యూ నిర్లక్ష్యాన్ని అర్థం చేసుకోవాలని నాగేంద్ర కలెక్టర్ ని కోరారు. ఎస్సీ, ఎస్టీ మంత్లీ స్పెషల్ పెన్షన్లను 2024 ఏప్రిల్ వరకూ శాంక్షన్ చేశారని, అయితే ప్రభుత్వం నుంచి బాధితుల అకౌంట్లో నగదు జమ కాలేదన్నారు. 2024 మే నుంచి ఎస్సీ ఎస్టీ పెన్షనుదారులకు కొత్త శాంక్షన్ ప్రొసీడింగ్స్ ఇవ్వలేదన్నారు. తహసిల్దార్లు తమ మండల పరిధిలోని పెన్షనుదారుల నుండి కొత్త శాంక్షన్ ప్రొసీడింగ్స్ కోసం అర్జీలు తీసుకోవడం లేదన్నారు. తల్లితండ్రులు లేని బత్తినేని మణికంఠ, నానిలకు 2023 నుంచి పెన్షన్ ఇవ్వటం లేదన్నారు. పెన్షన్ కోసం రిజిస్టర్ పోస్టు ద్వారా అర్జీ పంపిస్తే, అర్జీ రాలేదంటున్నారని కలెక్టర్‌కు చెప్పారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ కేసుల రిలీఫ్ చెల్లించేందుకు అవసరమైన నిధుల్ని అంచనా వేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపితే, డిమాండ్లో సగం కూడా ఇచ్చే పరిస్థితి ప్రభుత్వంలో లేదన్నారు. ఈ పరిస్థితుల్లో ఎంత మొత్తం అవసరమో కూడా సమగ్రమైన అంచనా నివేదిక కలెక్టరేట్లో లేదని, రెవెన్యూ యంత్రాంగం అలసత్వమే ఇందుకు కారణమన్నారు. నాగేంద్ర చెప్పిన అంశాలను నోట్ చేసుకున్న జిల్లా కలెక్టర్ మురళి సి సెక్షన్ సిబ్బంది పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సి సెక్షన్ ఉద్యోగుల పని తీరుపై సమీక్షించాలని డిఆర్ఓను ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో రిలీఫ్ ఫైళ్లను త్వరగా క్లియర్ చేయాలని, ఎస్సీ ఎస్టీ కేసుల్లో ఎంత రిలీఫ్ అవసరమో అంచనాలు తయారు చేసి తనకు నివేదిక ఇవ్వాలని కలెక్టర్ మురళి డిఆర్ఓను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మురళిని కలిసిన వారిలో మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, రాష్ట్ర గిరిజన బహుజన సంఘం అధ్యక్షుడు గంటా సుబ్బారావు, దళిత నాయకులు కాకుమాను రవి, తదితరులు ఉన్నారు.



# అందని ద్రాక్షలా మార్కాపురం జిల్లా ప్రకటన

## కాంగ్రెస్ పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి



## సయ్యద్ జావీద్ అన్వర్

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, అక్టోబర్ 10)**
ఎన్డీఏ కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మార్కాపురాన్ని జిల్లాగా చేస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు జిల్లాగా ప్రకటించకపోవడం శోచనీయమైన సంఘటనని కాంగ్రెస్ పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి సయ్యద్ జావీద్ అన్వర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత సయ్యద్ జావీద్ అన్వర్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ మార్కాపురాన్ని జిల్లా చేస్తామని హామీ ఇచ్చి ఓట్లు దండుకున్నారని, కానీ ఇప్పటివరకు జిల్లా ప్రకటన లేదని తెలిపారు. ఈ మధ్యకాలంలో జిల్లాల ప్రకటన ఉంటుందని సోషల్ మీడియాలో వైరల్ కావడంతో స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాల ప్రకటన ఇప్పుడే లేదని ప్రకటించడంతో ఈ ప్రాంత ప్రజలు నిలువునా మోసపోయారని తెలిపారు.వైఎస్ఆర్సీపీ అధికారం లో ఉన్నప్పుడు జగన్ యొక్క నియంతృత్వ పోకడకు ఈ ప్రాంత ప్రజలు బలయ్యారు. అప్పుడు కల్లబొల్లి మాటలతో మేము అధికారంలో రాగానే జిల్లా ప్రకటన చేస్తానని పదే పదే చిలక పలుకులు పలికిన టీడీపీ,ఎలక్షన్‌లో కూడా అదే నినాదాన్ని ప్రజలలో నానించి, అధికారం రాగానే ప్లేట్ ఫిరాయించారు. సదరు ప్రకటనతో కూటమి అధికారంలోకి వచ్చింది ప్రజలను, ఓటర్లను ఆకర్షించడానికి చెప్పిన మాటలు అని తేట తెల్లమౌతుందని సయ్యద్ జావీద్ అన్వర్ తెలిపారు.

# చీరాల ఆర్డీవోను కలిసిన నీలం నాగేంద్రరావు, గంటా సుబ్బారావు



**(షణ్ముఖ వెలుగు, చీరాల, అక్టోబర్ 10)**
చీరాల ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన దేవరకొండ అఖిలను దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు, బహుజన గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుబ్బారావులు మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు.

# సిరిమాను ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు జూలకంటి, ముత్తుముల

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 10)**
మాచర్ల మండల పరిధిలోని జమ్మలమడక గ్రామంలో నిర్వహిస్తున్న ముత్యాలమ్మ తల్లి జాతర రెండు సంవత్సరాలకు ఒకసారి అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ తల్లి జాతరను జరుపుకుంటారు. అందులోనూ భాగంగా గ్రామమంతా ఒకటై తిరుణాలలో అందరూ పాల్గొంటారు. జమ్మలమడక గ్రామ తిరునాళ్ల వానభోజనాలతో మొదలై ఏడు రోజులు నిర్వహిస్తారు. ఈరోజు ఐదవ రోజు సిరిమనులో భాగంగా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేలకు ఘనస్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం ఎమ్మెల్యేలను ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు రైతులు సుఖశాంతులతో ఉండాలనికు ఆకాంక్షిస్తూ అమ్మవారికి పూజలు నిర్వహించినట్లు ఎమ్మెల్యే జూలకంటి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్రి శివారెడ్డి, జూలకంటి అక్కిరెడ్డి, కొమ్మెర దుర్గారావు, పంగులూరు పుల్లయ్య, నేరెళ్ల వీరస్వామి, కూరాకుల కోటేశ్వరరావు, గుత్తికొండ సత్యనారాయణరెడ్డి, మండల తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# శ్రీ హరిహర క్షేత్రంలో వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



## శ్రీ కనకదుర్గదేవి అలంకారంతో అమ్మవారు వన దుర్గ దేవి అలంకరణతో అభయం ఇచ్చిన వాసవి మాత విశేష పూజలు నిర్వహించిన మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, కుటుంబ సభ్యులు.

**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, అక్టోబర్ 10)**
దసరా దేవి నవరాత్రులు సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో అమ్మవారి విశేష పూజా కార్యక్రమాలు ఎనిమిదవ రోజు గురువారం నిత్య పూజలు అలంకారాలతో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి అమ్మవారు శ్రీ కనకదుర్గదేవి తల్లిగా భక్తులకు దర్శనమిచ్చారు. దేవి శరన్నవరాత్రులు సందర్భంగా మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ వాసవి కన్యక పరమేశ్వరిదేవిని, పార్వతిదేవి అమ్మవారిని శిద్దా రాఘవరావు దంపతులు విశేష పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు.





**వనదుర్గదేవి విశేష అలంకరణలో**
భక్తులను కరుణించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు
క్షేత్రంలో కొలువైవున్న వాసవి అమ్మవారికి శిద్దా లక్ష్మి పద్మావతి ఆద్వర్యంలో అమ్మవారికి వివిధ,పూల,సుగంధ,ఫల వృక్షాలతో సాక్ష్యాత్తు సహజ వనం పుట్టి పడేలా ఆలయంలో వినూత్నంగా ఏర్పాటు చేసిన అమ్మవారి అలంకారం విశేషంగా ఆకర్షించింది.వన దుర్గ దేవి అలంకరణ చూసేందుకు భక్తులు బారులు తీరారు. శ్రీ వాసవి అమ్మవారికి విశేష పూజలు,పంచామృత సుగంధ ద్రవ్యాలు అభిషేకాలు, శ్రీ చక్రార్చన, ఉభయదాతలతో వాసవి మహిళలచే సామూహిక లలితా సహస్ర నామ పారాయణం, శ్రీ నగరేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేక పూజా కార్యక్రమం శ్రీ చక్రార్చన నవావరణ పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం మహిషాసుర మర్ధని అలంకరణతో భక్తులకు దర్శన భాగ్యం కలిగిస్తారని రాత్రి కి వాసవి అమ్మవారికి షోడశ హారతులు అందిస్తున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సాయి బాబా దంపతులు, కొణిజేటి సువర్ణ, గాదంశెట్టి లక్ష్మి, చలువాది మాధవి, కూరపాటి ధనలక్ష్మి, దాట్ల సువర్చల, ఏ అరుణ, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తొమ్మిది రోజుల పూల సంబురం

ప్రకృతికి ఇష్టమైన పండుగ..
ప్రకృతిని పూజించే పండుగ..
తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నం ఈ బతుకమ్మ పండుగ..
ప్రకృతి గొప్పదనాన్ని ముందు తరాల వారికి చాటి చెప్పే గొప్ప ప్రయత్నం..
తొమ్మిది రోజులు జరుపుకునే పండుగలో..
మగువలందరూ రకరకాల పువ్వులను చక్కగా పేర్చి బతుకమ్మను సిద్ధం చేస్తారు.
ఎన్నో ఔషధ గుణాలు కలిగిన తంగేడు, బంతి, చామంతి, సంపెంగ, సీత జడలు,
మందార, మరువ వంటి పూలను పేర్చి....
గౌరమ్మను అందులో కొలువుంచి...
సాయంత్రం సమయాను..
రోజుకో రకమైన ధాన్యాలతో కూడిన ప్రసాదాలను..
బతుకమ్మతోపాటు తీసుకుని వస్తారు..
పట్టు పావడాలతో సింగారించుకుని..
మగువలందరూ ఆడి పాడి..
గౌరమ్మకు తమ కష్టాలను చెప్తూ..
ఆ దేవి మహిమలను తలుస్తూ..
సంబురంగా బతుకమ్మను జరుపుకుంటారు..
బతుకమ్మలను బావిలో కానీ జల ప్రవాహంలో కానీ నిమజ్జనం చేస్తారు.
ఆ పసుపు కుంకుమలు నీటిలో కలవడం వల్ల క్రిమి కీటకాలను నాశనం చేస్తుంది.
మంచి ఔషధ గుణాలు కలిగిన తంగేడు వంటి పూలు నీటిలో కలిసి నీరును శుభ్రం
చేస్తుంది.
పచ్చదనాన్ని ఆహ్వానిస్తూ..
పర్యావరణాన్ని రక్షిస్తూ..
చెట్లు పూలను పూజించాలని...
బతుకమ్మను తోమిది రోజుల పూల పండుగగా ముందు
తరాలకు సాంప్రదాయంగా అందిస్తున్నారు..



మీ
పొదిలి శ్రావణి

# దబ్బల శ్రీమంత్‌రెడ్డి దంపతలచే చెంగాళ్ళమ్మ తల్లికి మహా చండీయాగం

**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇన్‌ఛార్జి, అక్టోబర్ 10)**
శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానము నందు శరన్నవరాత్రులు సందర్భంగా 8వ రోజు సహాయ కమీషనరు , కార్యనిర్వహణాధికారి బి. ప్రసన్నలక్ష్మి పర్యవేక్షణలో శ్రీ అమ్మవారికి వేద పండితులచే అత్యంత వైభవముగా చండీయాగం నిర్వహించుట జరిగింది. ఉభయకర్తలుగా సూళ్లూరుపేట మున్సిపాలిటీ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, హారిక దంపతులు సూళ్ళూరుపేట వారు వ్యవహరించినారు. కార్యక్రమంలో శరన్నవరాత్రులు సందర్భంగా చెంగళమ్మను దుర్గా అలంకారంలో అలంకరించి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సూళ్లూరుపేటలోని సూళ్లూరు నాగరాజాపురం లెప్పర్సీ కాలనీ ప్రాంతాల నుంచి అమ్మవారికి సూళ్లూరుపేట ఆడపడుచులు సారెలు ఘనంగా కాలినడకన తీసుకు వచ్చి సమర్పించారు. కార్యక్రమంలో సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకు తోట రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# పెట్లూరు రమణారెడ్డి కుటుంబానికి పరామర్శ





**(షణ్ముఖ వెలుగు, డక్కిలి, అక్టోబర్ 10)**
వెంకటగిరి నియోజకవర్గంలో డక్కిలి మండలం తీర్థంపాడు గ్రామ పంచాయతీలో వైసీపీ నాయకులు పెట్లూరు రమణారెడ్డి సతీమణి సుజాతమ్మ ఇటీవల అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి వారి నివాసానికి వెళ్ళి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట డక్కిలి మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# పార్వతమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసిన ఎంపి మాగుంట







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 10)**
దేవి నవరాత్రుల సందర్భంగా నగరంలోని కొత్తపట్నం బస్టాండ్ దగ్గర గల గంగాపార్వతీ సమేత రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో, గంటాపాలెంలో ఉన్న పార్వతమ్మ వారి దేవస్థానంలో గురువారం సాయంత్రం ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఎంపి మాగుంటను పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుదేశంపార్టీ నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, అయినాబత్తిన ఘనశ్యాం, తాతా ప్రసాద్, ఆత్మకూరి బ్రహ్మయ్య, ఇతర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com